www.siridaily.com
తెలుగు దినపత్రిక
# సిరి
...People Voice
మంగళవారం, డిసెంబర్ 10, 2024 సంపుటి-1 సంచిక-1 పేజీలు - 4



# చిరిగిన విస్తరి.. చెరిగిన బతుకు!

## కానరాని విస్తరాకులు.. ప్లాస్టిక్ రాకతో తగ్గిన వినియోగం

- భోజనాలకు ప్లాస్టిక్ ప్లేట్లు దిక్కు!
- ధర తక్కువైనా ఆసక్తి చూపని వినియోగదారులు
- ఉపాధి కోల్పోతున్న గ్రామీణ కార్మికులు

2 లో



*"అతిథి దేవోభవ.. అన్నారు పెద్దలు.. ఈ నానుడిని నిజం చేస్తూ అప్పట్లో చెట్ల ఆకులతో తయారు చేసిన విస్తరాకుల్లో భోజనం వడిస్తే మన దేశం సంస్కృతి, సాంప్రదాయం, అతిథి మర్యాద కనిపించింది. అధునిక యుగంలో ప్రస్తుతం సంప్రదాయం మాట ఎలా ఉన్నా ప్లాస్టిక్ వినియోగం మాత్రం విపరీతంగా పెరిగిపోయింది. దీంతో ట్రెండ్ మారిందని రోగాలను తెచ్చి పెట్టే ప్లాస్టిక్ విస్తరాకులలో భోజనం చేస్తున్నారు. ప్లాస్టిక్ వినియోగం విపరీతంగా పెరిగిపోవడంతో ఆకులతో చేసిన విస్తరాకులు కనుమరుగవుతున్నాయి. వీటిపై ఆధారపడ్డ కార్మికులు రోడ్డున పడుతున్నారు. వారి బతుకులు వడ్డించిన విస్తరిలా మారిపోతుంది.. ఆధునిక విస్తరాకుల పై 'సిరి న్యూస్' ప్రత్యేక కథనం..*

**- రామాయంపేట (సిరి న్యూస్)**

## దివ్యాంగుల సమస్యలపై ప్రత్యేక దృష్టి



- నేటినుంచి దివ్యాంగుల కోసం ప్రత్యేక ప్రజావాణి
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ డిసెంబర్ 9(సిరిన్యూస్):** మెద క్ జిల్లాలో ఉన్న దివ్యాంగుల కొరకు ప్రతినెల రెండవ మంగళవారం ప్రత్యేక ప్రజావాణి ఏర్పాటు చేసి వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణిపై ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం రోజు దివ్యాంగుల కొరకు ప్రత్యేక ప్రజావాణి ఏర్పాటు చేస్తామని ఇచ్చిన మాటపై కట్టుబడి ఉండి వెంటనే ప్రజావాణిపై అధికారులతో సంప్రదించి ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ప్రతినెల రెండో మంగళవారం ప్రజావాణి ఏర్పాటు చేయాలని సంబంధిత గ్రామీణ అభివృద్ధి, జిల్లా స్త్రీ శిశు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ,సమన్వయంతో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో ప్రత్యేక ప్రజావాణి ఉంటుందన్నారు. సంబంధిత సంక్షేమ శాఖ అధికారి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణికి జిల్లా స్త్రీ శిశు, దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి, ఎల్డిఎం, ఆర్టీసీ డిఎం, మెప్మా పీడీ సంబంధిత శాఖల అధికారులు హాజరుకావాలని కలెక్టర్ ఈ సందర్భంగా ఆదేశించారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయం

- జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్



**జహీరాబాద్, డిసెంబర్ 9 (సిరిన్యూస్):** బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ తెలిపారు. సోమవారం జహీరాబాద్ పట్టణ సమీపంలోని పస్తాపూర్ గ్రామ శివారులో ఓ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. అరులైన వారికి సంక్షేమ పథకాలు అందించడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకంలో పెళ్లి చేసుకున్న ఆడబిడ్డలకు చెక్కులు పంపిణీ చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అరులైన వారందరికి ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేసిందన్నారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. రైతులకు పంట రుణాలు మాఫీ చేసి ఆదుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీ అన్నారు. జహీరాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు.



## గ్రూప్-2 పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

### మెదక్ అదనపు కలెక్టర్ నగేష్

**మెదక్, డిసెంబర్ 9(సిరిన్యూస్):** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్( టీజీపీఎస్సీ) ఆధ్వర్యంలో డిసెంబర్ 15, 16 తేదీలలో నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మెదక్ జిల్లా

మిగతా 2లో..

## దంపతులను ఢీ కొట్టిన కారు

### ఒకరు మృతి..మరొకరికి గాయాలు

**రామాయంపేట, డిసెంబర్ 9(సిరిన్యూస్):** వ్యవసాయ పొలం వద్దకు పనుల నిమిత్తం కొరకు నడుచుకుంటూ వెళుతున్న దంపతులను అతివేగంగా వచ్చిన కారు ఢీకొనడంతో అక్కడికక్కడే భార్య మృతి చెందగా భర్తకు తీవ్ర గాయాలైన సంఘటన నార్సింగ్ మండల కేంద్రంల సోమవారం నాడు చోటుచేస్తుంది. నార్సింగ్ ఎస్సై మొహమ్మద్ మోహినుద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం నార్సింగ్ మండలానికి చెందిన వార్తపు లక్ష్మి (40) భర్త నాగరాజుతో కలిసి నడుచుకుంటూ నర్సింగ్ గ్రామ శివారులో ఉన్న పొలానికి నడుచుకుంటూ వెళుతున్న దంపతులు నిద్దర్నీ హైదరాబాద్ నుంచి నిజాంబాద్ వైపు వెళుతున్న కారు డ్రైవర్ ఆ జాగ్రత్తతో నడపడంతో దంపతుల నిద్ర ఢీకొంది. ఈ ప్రమాదంలో వట్టెపు లక్ష్మి అక్కడికక్కడే మృతి చెందగా ఆమె భర్త నాగరాజుకుతీవ్ర గాయాలయ్యాయి. స్పందించిన స్థానికులు చూసి గాయాల పాలైన నాగరాజును స్థానికులు ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన సంఘటన స్థలానికి చేరుకున్న తాసిల్దార్ షేక్ కరీం పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం లక్ష్మీ మృతదేహాన్ని రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ఎస్సై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# చిరిగిన విస్తరి.. చెరిగిన బతుకు.!

## కానరాని విస్తరాకులు.. ప్లాస్టిక్ రాకతో తగ్గిన వినియోగం

- భోజనాలకు ప్లాస్టిక్ ప్లేట్లు దిక్కు!
- ధర తక్కువైనా ఆసక్తి చూపని వినియోగదారులు
- ఉపాధి కోల్పోతున్న గ్రామీణ కార్మికులు

**రామాయంపేట (సిరి న్యూస్)** ప్లాస్టిక్ వినియోగం తో విస్తారాకులు కనుమరుగవుతున్నాయి... వీటిపై ఆధార పడ్డ కార్మికులు రోడ్డున పడుతున్నారు. వారి బతుకులు వడ్డించిన విస్తరాకులా మారిపోతుంది. గతంలో విస్తరాకులు లేనిదే ఏ శుభకార్యం ప్రారంభమయ్యేది కాదు. పూజ చేయాలంటే ఏ కార్యక్రమం మొదలు పెట్టాలన్నా విస్తరాకుదే మొదటి స్థానం. వివాహాలలో వండి భోజనాల్లో విస్తరాకులనే వాడేవారు. నేటి యాంత్రిక యుగంలో రోజు రోజుకు చోటు చేసుకుంటున్న నూతన పోకడలతో విస్తరాకులు కనుమరుగ వుతున్నాయి. ప్లేట్ల వాడకం పెరిగిపోవడంతో విస్తరాకులు కనిపించడం లేదు. విస్తరాకుల లో తింటే ఆరోగ్యం.బాగుం టుందని వైద్యులు పేర్కొంటున్నప్పటికి ప్రజల్లో మాత్రం అవగాహన కరువైంది. నేడు పిల్లలకు అప్పటి విస్తారాకులు అంటే తెలియని పరిస్థితి ఏర్పడింది. దీంతో వీటిని తయారు చేసే గ్రామీణ కార్మికులు ఉపాధి కోల్పోతున్నారు.

### గతంలో డిమాండ్ ఎక్కువే

కార్మికురాలు రామారపు కళావతి. రామాయంపేట. గతంలో పెళ్లిళ్లు, శుభకార్యాలు, పండుగలు, ఉత్సవాల్లో దేవతా మూర్తులకు నైవేద్యం పెట్టేందుకు ఇస్తరాకులను పెద్ద ఎత్తున ఉపయోగించేవారు. సమాజంలో చోటు చేసుకుంటున్నా మార్పులకు విస్తరాకులు కనుమరుగవు తున్నాయి. గ్రామాల్లో లభించే మోతి కాకు చెట్టు ఆకులతో తయారు చేసేవాళ్ళం.

### ఆకులలో భోజనం చేస్తే ఆరోగ్యం

ప్రకృతి సిద్ధంగా లభించే మోతికాకలతో తయారు చేసే విస్తరాకుల లో ఎలాంటి రసాయనాలు, ఇతర వస్తువులు, వాడకుండా తయారు చేయడం వల్ల వీటిని ఉపయోగించే వారికి ఎంతో ఆరోగ్యం ఉంటుందని వైద్యులు పేర్కొంటున్నారు. పేపర్ ప్లేట్లను యంత్రాల పై తయారు చేయడం వాటికి వివిధ రసాయనాలు అందించి అందంగా తయారు చేసి విక్రయిస్తారు. వీటి వల్ల ఆరోగ్యానికి అనర్థాలు సంభవించే అవకాశాలు ఉంటాయని చెబుతున్నారు.

### కార్మికురాలు మర్కు : లక్ష్మి



వివాహాల సీజన్ లో పెద్ద ఎత్తున ఇవి అమ్ముడు పోయేవి. గత కొన్ని సంవత్స రాలుగా పేపర్ ప్లేట్లు వాడకం ప్రారంభం కావడంతో వీటికి ఆదరణ పూర్తిగా తగ్గింది. ఎక్కడ చూసిన పేపర్ ప్లేట్లును. ఫైబర్ ప్లేట్లును ఉపయోగి స్తున్నారు. 20 నుంచి 30 వరకు ఒక కట్ట విస్తరాకులు విక్ర యించేవాళ్ళం. కానీ నేడు వీటికి ఆదరణ లేకపోవడంతో గ్రామాల నుంచి విస్తరాకులను తీసుకువచ్చి విక్రయించే వారు ఉపాధి కోల్పోతున్నారు.

### జోరుగా పేపర్, ఫైబర్, ప్లేట్ల అమ్మకాలు



మార్కెట్లో జోరుగా పేపర్ ప్లేట్లు ఫైబర్ ప్లేట్ల అమ్మకాలు జరుగుతున్నాయి. వ్యాపా రులు వీటిని అందంగా కని పించేందుకు ఆకుపచ్చ రంగుల్లో సిల్వర్ రంగుల లో తయారు చేసి పేపర్ ప్లేట్ లను విక్రయిస్తున్నారు. ఇంతేకా కుండా. ఫైబర్ తో తయారుచేసిన ప్లేట్లను అందంగా ముస్తాబు చేసి విక్రయిస్తున్నారు. వీటి ధర విస్తారాకుల కంటే అధికంగా ఉన్నప్పటికీ ప్రజలు వీటికే మొగ్గు చూపుతున్నారు. కొన్ని హోటళ్లలో మోతికాకు, అరటాకు, విస్తర్లను వినియోగిస్తూ పూర్వపు రోజులను గుర్తుచే స్తున్నారు. ఇప్పటికైనా ఇప్పటికైనా ప్రజల్లో అవగాహన పెరిగి రసాయన ప్లేట్లకు బదులు విస్తరాకుల వినియోగిస్తే ఆరోగ్యంతో పాటు కార్మికులకు ఉపాధి కూడా లభిస్తుంది.

**డాక్టర్ ప్రదీప్ రావు**

---

## అధికారులు సమయ పాలన పాటించాలి

### అదనపు కలెక్టర్ నగేష్

**మెదక్, డిసెంబర్ 9(సిరిన్యూస్):** ప్రతి సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణికి వివిధ శాఖల అధికారులు సమయపా లనకు ప్రాధాన్యత నివ్వాలని అదనపు కలెక్టర్ నగేష్ పేర్కొన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజావాణిలో సంబంధిత డిఆర్ఓ భుజంగరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు సంబంధిత ఇతర శాఖల అధికారులతో కలిసి వివిధ సమస్యలపై ప్రజావాణికి వచ్చిన ప్రజల నుండి వినతుల స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో ప్రజల నుండి 53 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవే సేందుకు, వారి సమస్యలను పరిష్కరిం చేందుకు ప్రజావాణి నిర్వహిస్తున్నామని అధికారులందరూ ప్రజావాణి రోజున 10-15 నిమిషాలకల్లా హాజరై అటెండెన్స్ లో సంతకం పెట్టాలన్నారు,. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు-06, ధరణి-23, పింఛన్లు-02, ఇతర సమస్యలు-22 మొత్తం 53 దరఖాస్తులు స్వీకరించడం జరిగిం దన్నారు.

---

## గ్రూప్-2 పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**తరువాయి..**

పరిధిలో గ్రూప్-2 పరీక్షల నిర్వహణకు సంబంధిత అధి కారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్- 2 పరీక్షను ప్రశాంతంగా, సమర్థ వంతంగా నిర్వహించుటకు అందరూ కోఆర్డినేషన్ తో పని చేయాలని, పరీక్ష నిర్వహణకు సంబంధిత శాఖ అధికా రులకు టీజీపీఎస్సీ నిబంధనల మేరకు ఏర్పాట్లు చేయవల సిందిగా ఆదేశించారు. ఈసారి జిల్లాలో 16 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. మెదక్-11, నర్సాపూర్-03, తూప్రాన్-02 సెంటర్స్ ఉంటాయన్నారు. 5,855 విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో నిరంతరం కరెంట్, నీటి వసతి, సీసీ కెమెరాలు, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేసేలా చూడాలని అన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈనెల 15 ,16 తేదీలలో పరీక్షను ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు, మధ్యాహ్నం 3.00 గంటల నుండి 5. 30 వరకు పరీక్ష నిర్వహించబడు తుందని, మధ్యాహ్నం నిర్వహించే పరీక్ష సాయంత్రం 5:30 వరకు ఉంటుందని అన్నారు. 15 వ తేదీన నిర్వహించే గ్రూప్-2 పరీక్ష జనరల్ స్టడీస్, జనరల్ ఎబిలిటీస్ పేపర్-01 ఉంటుందని, మధ్యాహ్నం హిస్టరీ, పాలిటీ, మరియు సొసైటీ, పేపర్-02, పరీక్ష రాయాల్సి ఉంటుందని, 16వ తేదీ ఎకనామిక్ డెవలప్మెంట్ పేపర్-3, మధ్యాహ్నం తెలంగాణ మూమెంట్ అండ్ స్టేట్ ఫార్మేషన్ అనే అంశంపై పేపర్-04 పరీక్ష రాయాల్సి ఉంటుందన్నారు. అందుకు ప్రతి పరీక్ష కేంద్రాలలో లైటింగ్ ఉండే విధంగా ఏర్పాటు చేయాలని కావలసిన ఏర్పాట్లను చీఫ్ సూపరింటెండ్లు ఏర్పాటు చేయాలని సూచించారు, పరీక్ష రాసే అభ్యర్థులు ఒక రోజు ముందుగా పరీక్ష కేంద్రాన్నిచూసుకోవాలని.

---

## ఖేడ్‌లో సోనియా గాంధీ జయంతి వేడుకలు

**నారాయణఖేడ్, డిసెంబర్ 9(సిరిన్యూస్):**

నారాయణఖేడ్ పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే నివాస గృహంలో సోనియాగాంధీ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా నాయకులు సుధాకర్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఘనత సోనియాగాంధీకి దక్కిందని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు భోజిరెడ్డి మండల అధ్యక్షులు తాహెర్, మాజీ డి, కౌన్సిలర్లు హనుమన్లు, రాజేష్ ,సద్దాం ,రామకృష్ణ ,వివేకానంద , నాయకులు నరేష్ యాదవ్, పండరి రెడ్డి, ముంతాజ్, నగేష్,




పండరినాథ్ పాటిల్, మాణిక్యం , శంకర్ ముదిరాజ్, శంకర్ నాయక్ , పవన్, పండరి సుబ్బారెడ్డి, పెరుమాళ్ గౌడ్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

---

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**రామాయంపేట, డిసెంబర్ 9(సిరిన్యూస్):**



రామాయంపేట మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డుకు సంబంధించిన శిరీషయాదగి రిలకు మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సోమవారం అందజేయడం జరిగింది. ఈ చెక్కును టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి,వార్డు కౌన్సిలర్ దేమే యాదగిరి, ప్రధాన కార్యదర్శి అల్లాడి వెంకటేష్, చింతల స్వామి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆసుపత్రులకు ఖర్చులు పెట్టుకున్న డబ్బులను ఇప్పించడంలో సీఎం రిలీఫ్ ఎంతో ఉపయోగ పడుతుం దన్నారు.

---

## పూర్వ విద్యార్థులతో స్వర్ణోత్సవ వేడుకలు

**సిద్దిపేట, డిసెంబర్ 9 (సిరిన్యూస్):**

సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 1974లో డిగ్రీ పూర్తి చేసి 50 సంవత్సరాలు పూర్తయినందున కళాశాలలో స్వర్ణోత్సవ సంబరాలు నిర్వహించ తలపెట్టామని స్వర్ణోత్సవ సంబరాల వేదిక కమిటీ సభ్యులు హరిశ్చంద్ర తెలిపారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో కమిటీ సభ్యులు అమ్మన చంద్రారెడ్డి, మహిపాల్ రెడ్డిలతో కలిసి ఆయన మాట్లాడారు. ఈనెల 20న సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆడిటోరియం ఈ సంవత్సరం సంబరాలకు వేదిక కానుందని తెలిపారు. ఈ స్వర్ణోత్సవం సంబరాలు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అధ్యక్షతన కొనసాగుతాయన్నారు. 1974లో డిగ్రీ పూర్తి చేసిన అన్ని బ్యాచ్ ల, గ్రూపుల విద్యార్థులు ఈ స్వర్ణోత్సవ సంబరాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. 1974లో సిద్దిపేటలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు చదువుకున్నారని ఇప్పుడు ఎక్కడ ఉన్న సంబరాలలో పాల్గొనాలన్నారు. పూర్వ విద్యార్థులకు అధ్యాపకులకు ఈ సందర్భంగా సన్మానం చేస్తున్నామని చెప్పారు. రిజిస్ట్రేషన్ కోసం కమిటీ సభ్యులను నేరుగా కానీ, ఫోన్ ద్వారా 9618195145 నంబర్ లో సంప్ర దించాలని కోరారు.

# తెలంగాణ ప్రదాత సోనియాగాంధీ

- గడీల పాలనతో ప్రజలను దోచుకున్న బిఆర్ఎస్
- ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో పేదలకు న్యాయం
- డిసిసి అధ్యక్షుడు తూంకుంట నరసారెడ్డి

**గజ్వేల్, డిసెంబర్ 9(సిరిన్యూస్):** తెలంగాణ ప్రాంత ప్రజల ఆకాంక్షను నెరవేర్చడానికి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ అని సిద్దిపేట జిల్లా డిసిసి అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి అన్నారు. గజ్వేల్ పట్టణంలో తెలంగాణ ప్రధాత సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గజ్వేల్ 6వ వార్డ్ లో కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు ఏర్పాటుచేసిన సిమెంట్ బెంజిలను ప్రారంభించి కేక్ కట్ చేయడం జరిగింది అనంతరం గజ్వేల్ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో హమాలీలకు దుస్తులను పంపిణీ చేశారు. ఇంద్ర పార్క్ చౌరస్తాలు ఇంద్ర గాంధీ విగ్రహానికి పూల మాలవేసి సోనియా గాంధీ గారి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం కోలాభిరామ్ గార్డెన్ లో గజ్వేల్ మండల పరిధిలోని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులలో ఘనంగా సన్మానించారు. అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన యువజన కాంగ్రెస్ కమిటీ సభ్యులను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా తూంకుంట నర్సారెడ్డి మాట్లాడుతూ దశాబ్దాలుగా తెలంగాణ ప్రాంత ప్రజల ఆకాంక్ష అయిన తెలంగాణ రాష్ట్రాన్ని సోనియాగాంధీ ఇచ్చారన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. స్వార్థ రాజకీయాలతో గడీల పాలన కొనసాగించి గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను దోచుకుందన్నారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి దివాలా తీయించి నిందలు కాంగ్రెస్ ప్రభుత్వం పై వేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ కట్టు,బొట్టును, సాంప్రదాయాన్ని ప్రతిబింబించే విధంగా, పాడిపంటల పచ్చదనాన్ని అద్దం పట్టినట్టు తెలంగాణ తల్లి విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి రూపొందింప చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ భూమిరెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అంక్షా రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షుడు సర్వర్ పాషా, వివిధ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గజ్వేల్ నియోజకవర్గం,జిల్లా కమిటీ నియోజకవర్గ కమిటీ కార్యవర్గం పాల్గొన్నారు.



మెడల్ గెలుచుకున్న అక్షయ్ కుమార్

## జాతీయ స్థాయిలో సత్తా చాటిన అక్షయ్ కుమార్

**పటాన్ చెరు, డిసెంబర్ 9 (సిరి న్యూస్):** జిన్నారం మండలం ఊట్ల పంచాయతీ దాది గూడ గ్రామానికి చెందిన గంగు అక్షయ్ కుమార్ జాతీయ స్థాయి జావలిన్ త్రో పోటీల్లో సత్తా చాటాడు. అక్షయ్ హత్నూర మండలం చింతల చెరువు గ్రామంలోని కార్మెల్ స్కూల్ 9వ తరగతి చదువుతున్నాడు. ఇటీవల ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం విజయవాడలో జరిగిన జాతీయ స్థాయి జావలిన్ త్రో పోటీల్లో ద్వితీయ స్థానం సాధించాడు. కొడుకు జాతీయ స్థాయిలో ప్రతిభ చటడం పై తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

## ఆర్టీసీ బస్సు కింద పడి మహిళకు గాయాలు

**ఆందోల్, డిసెంబర్ 9(సిరిన్యూస్) :** ఆందోలు మండలం అన్నాసాగర్ వద్ద ఆర్టీసీ బస్సు ఎక్కబోతున్న మహిళ ప్రమాద వశాత్తు కింద పడడంతో ఆమె కాలిపై నుండి బస్సు వెళ్లి మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. అన్నాసాగర్ గ్రామానికి చెందిన ఎరుకలి పెంటమ్మ అన్నా సాగర్ బస్టాండ్లో చిలిపిచేడ్ కు వెళ్దామని వేచి ఉంది. అదే సమయంలో నర్సాపూర్ బస్ డిపో కి చెందిన బ స్సు ఎక్కడానికి ప్రయత్నిస్తుం డ గా ఆమె బస్సు నుండి క్రిందపడి ఎడమ కాలుపై బస్సు వెళ్లిపోయింది. దీంతో ఆమె తీవ్రంగా గాయ ప డింది. బాధితురాలి బావ ఎరుకలి బీరప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఆర్టీసీ బస్సును రవీందర్ అనే వ్యక్తి నడిపినట్లు పోలీసులు తెలిపారు.

## ఎక్సైజ్ సీఐపై చర్యలు తీసుకోండి

**ఆందోల్, డిసెంబర్ 9(సిరిన్యూస్):** జోగిపేటఎక్సైజ్ సీఐ సాగర్ రెడ్డి బెల్ట్ షాపులకు అండగా ఉన్నాడని, అతనిపై తగు చర్యలు తీసుకోవాలని మాలమహానాడు ఆధ్వర్యంలో దళిత సంఘాలు డిమాండ్ చేశాయి. బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోని ఆందోల్ ఎక్సైజ్ సీఐ పై సంగారెడ్డి లోనీ కలక్టరేట్ లో జిల్లా అడిషనల్ ఎక్సైజ్ సూపరెండెంట్ కు దళిత సంఘాల తరపున సోమవారం నాడు పిర్యాదు చేశారు. ప్రజా వాణిలో అడిషనల్ కలెక్టర్ను కలిసి సీఐపై పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో అడిషనల్ కలెక్టర్ సంబంధిత అధికారులపై ఆగ్ర హం వ్య క్తం చేసిన ట్లు తెలిపారు. బెల్టు షాపులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని హుకుం జారి చేశారు. ఈ కార్య క్ర మంలో దళిత సంఘాల నాయకులు ఆందోల్ మల్లేశం, పొట్టిపల్లి మొగులయ్య, బహుజన ప్రసాద్, జంగం మహేష్, పరిపూర్ణ, విజయ్ కుమార్ పాల్గొన్నారు.



మహా పడిపూజలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు

## ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

- పురం గిరిధర్ గురుస్వామి ఆధ్వర్యంలో ఏర్పాట్లు

**మనోహరబాద్, డిసెంబర్ 9 (సిరిన్యూస్):** పురం గిరిధర్ ముదిరాజ్ గురుస్వామి, ఎంపిపి పురం నవనీత రవీందర్ ముదిరాజ్ కన్నె స్వామిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 18వ అయ్యప్ప మహా పడిపూజ సోమ వారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునిత లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, మాజీ ఫారెస్ట్ డెవలప్మెంట్ చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిటుకుల మహిపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్ గురు స్వామి,జిల్లా నాయకులు కావేరి వెంకట్ రెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జూపల్లి మల్లారెడ్డి,గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, జగ్గ ప్రభాకర్ గౌడ్ గురుస్వామి, వీరబోయిన గోపాల్ ముదిరాజ్ గురుస్వామి, వివిధ గ్రామాల అయ్యప్ప స్వాములు, భక్తులు, నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అలాగే ముందు అయ్యప్ప స్వాములతో కలిసి స్వామి వారిని గ్రామంలోని హనుమాన్ దేవాలయం నుండి ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.




నిందితున్ని పట్టుకున్న పోలీసులు

## పది లీటర్ల గుడుంబా పట్టివేత

### బైక్ సీజ్.. నిందితుడి అరెస్టు

**హుస్నాబాద్, డిసెంబర్ 9(సిరిన్యూస్):** అక్రమంగా తరలిస్తున్న గుడుంబాను ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. ఆదివారం రాత్రి సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం గండిపల్లి పరిధిలోని ఏన్యాతండాకు చెందిన ముడావత్ కిషన్ పదిలీటర్ల గుడుంబాను తరలిస్తుండగా ఎస్సై దామోదర్ సిబ్బందితో కలిసి పట్టుకున్నాడు. గుడుంబాను ద్విచక్ర వాహనాల్లో తరలిస్తున్నారనే సమాచారంతో ఎస్సై దామోదర్ తన సిబ్బంది సతీశ్, గణేశ్ తో కలిసి గండిపల్లి, రామవరం శివారులో మాటు వేశారు. అటుగా వస్తున్న బైక్ ను ఆపి తనిఖీ చేయగా గుడుంబా ప్యాకెట్లు బయటపడ్డాయి. నిందితుడు ఏన్యాతండాకు చెందిన ముడావత్ కిషన్ గా గుర్తించారు. గుడుంబా ప్యాకెట్లతో పాటు బైక్ ను సీజ్ చేశారు.

## మహిళా సంఘాలను మోసం చేసిన సీఏ

- పోలీసులకు ఫిర్యాదు చేసిన మహిళలు

**రామాయంపేట, డిసెంబర్ 9(సిరిన్యూస్)** ప్రతి నెల చెల్లించాల్సిన డబ్బులను బ్యాంకులో చెల్లించకుండా, తమను విలేజ్ ఆర్గనైజింగ్ అసిస్టెంట్ మోసం చేసిందంటూ మహిళా సంఘాల సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. మెదక్ జిల్లా నిజాంపేట మండలం నందిగామ గ్రామానికి చెందిన 8 మహిళా సంఘాల సభ్యులు సోమవారం సిఐ వెంకట్ రాజా గౌడ్ ను కలిశారు. ప్రవీణ అనే సి ఏ తమ నుండి ప్రతినెల డబ్బులు తీసుకొని బ్యాంకులో చెల్లించలేదని, బ్యాంకు వారు తమకు నోటీసులు పంపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సైతం సీఏ గ్రామానికి చెందిన కొన్ని మహిళా సంఘాల డబ్బులను వాడుకున్నారని, ఇప్పుడు తమకు డిసిసిబి బ్యాంక్ నుండి నోటీసులు పంపిణీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పరారీలో ఉన్న సిఏ ప్రవీణ ను అరెస్టు



బ్యాంక్ నుండి వచ్చిన నోటీసులు చూపిస్తున్న మహిళలు

చేసి డబ్బులు రికవరీ చేసి తమను ఆదుకోవాలని మహిళా సంఘం సభ్యులు విజ్ఞప్తి చేశారు.

# ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- సంగారెడ్డి కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి, డిసెంబర్ 9(సిరిన్యూస్):**


ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 74 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలనుఅదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, ట్రైనీ కలెక్టర్ మనోజ్, డి ఆర్ ఓ పద్మజ రాణి, ఆర్డీఓ రవీంధర్ రెడ్డి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ క్రాంతి

## స్ట్రాంగ్ రూంలను పరిశీలించిన కలెక్టర్

ప్రతి మూడు నెలలకు ఒకసారి ఎన్నికల నియమావళి ప్రకారం, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్ పరిశీలన నిర్వహించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు స్తానిక ఓల్డ్ డి.ఆర్.డి.ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ సమీప ప్రాంతంలోని భద్రతా ఏర్పాట్లను, పోలీస్ బందోబస్తును, సీసీ కెమెరాల పనితీరు, విద్యుత్ సౌకర్యం, స్ట్రాంగ్ రూమ్ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సిబ్బందికి తగిన సూచనలు చేశారు.సీసీ కెమెరాల పనిచేసే విధానాన్ని పరిశీలించి, అవి నిరంతరం పనిచేస్తున్నాయా లేదా, విద్యుత్ సరఫరా నిరంతరంగా కొనసాగుతుందా అన్నది పరిశీలించి, అవరోధాలేవైనా ఉంటే వెంటనే నివారించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.విధి నిర్వహణలో వున్న సిబ్బందికి పటిష్టమైన భద్రతా జాగ్రత్తలు పాటించాలంటూ కలెక్టర్ సూచనలు చేశారు. రిజిస్టర్ లను తనిఖీ చేసి, తగిన సంతకాలు చేశారు. స్ట్రాంగ్ రూమ్ లను నిరంతరంభద్రంగాఉంచేందుకు తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్త తీసుకోవాలని అన్నారు.మౌలిక వసతుల మెరుగుదలపై రూమ్ చుట్టూ పరిశీలించి, ఎటువంటి అవాంఛనీయ పరిస్థితులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ రవీందర్ రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఆంథోని, సిబ్బంది పాల్గొన్నారు.



బాధితులకు ఎల్వోసీ అందజేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

# నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్

- ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి
- రూ. 2.50 లక్షల ఎల్ఓసి అందజేత

**పటాన్ చెరు, డిసెంబర్ 9(సిరిన్యూస్):**

ఆపద కాలంలో నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి వరం అని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జెపి కాలనీకి చెందిన గంగాధర్ రెడ్డి కుమారుడు సాయి కిరణ్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్నాడు. ఈ నేపథ్యంలో మెరుగైన చికిత్స కోసం స్థానిక ఎమ్మెల్యే ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. చికిత్స కోసం మంజూరైన రూ.2.50 లక్షల ఎల్ఓసీ అనుమతి పత్రాన్ని సోమవారం ఎంఎల్ఏ బాలుడు తండ్రికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు. పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా పాలన అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు యాదగిరి యాదవ్, దేవానంద్, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచులు అంతిరెడ్డి, భాస్కర్ గౌడ్ పాల్గొన్నారు.




# పోలీసుల అదుపులో సర్పంచ్‌లు

**హత్నూర, డిసెంబర్ 9(సిరిన్యూస్):**

అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్నారనే సమాచారం మేరకు మండలంలోని పలు గ్రామాల మాజీ సర్పంచులను సోమ వారం పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం ఖర్చు చేసిన పెండింగ్ బిల్లుల విషయమై అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి వాటికి సంబంధించిన నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మాజీ సర్పంచుల జెఏసీ సంఘం అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు ముందుస్తుగా సర్పంచులను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.

# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

- ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేసిన కాంగ్రెస్ శ్రేణులు

**మెదక్, డిసెంబర్ 9(సిరిన్యూస్):**

మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం సోనియాగాంది జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు ఆధ్వర్యంలో కేక్ ను కట్ చేసి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్ మాట్లాడుతూ సోనియాగాంధీ వల్లే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు మేడి మధుసూదన్ రావ్, దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, ఆవారి శేఖర్, లక్ష్మి నారాయణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్, దాయర రవి, మంగ మోహన్ గౌడ్, ఎస్.డి. జ్యోతి క్రిష్ణ, హరిత, స్వరూప, నాగరాజు, ప్రభాకర్, పోచేందర్, ముజాపిర్, జిలకరి రాజలింగం, మంగ రమేశ్ గౌడ్, దేవులా, మహ్మద్ సూఫి, గాడి రమేశ్, మంగ రవి, ముజీబ్, సలీం, సుదర్శన్, ప్రవీణ్, హమీద్, శ్రావణ్, ప్రభాకర్ లతో పాటు తదితరులు పాల్గోన్నారు.



కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

# రేవంత్ సర్కార్‌లో నిరంకుశ పాలన


- బీఆర్ఎస్ దౌల్తాబాద్ పట్టణాధ్యక్షుడు అజ్మత్ అలీ

**హత్నూర, డిసెంబర్ 9(సిరిన్యూస్):**

కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ పాలనను కొనసాగిస్తుందని బీఆర్ఎస్ దౌల్తాబాద్ పట్టణాధ్యక్షుడు అజ్మత్ అలీ ఆరోపించారు. సోమవారం నిర్వహించిన అసెంబ్లీ సమావేశాలకు బిఆర్ఎస్ నాయకులను అసెంబ్లీ హాల్లోకి రానివ్వకుండా అడ్డుకోవడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలపై బిఆర్ఎస్ నాయకులు సభా సమక్షంలో నిలదీస్తారనే ఉద్దేశ్యంతోనే సిఎం రేవంత్ రెడ్డి పోలీసుల చేత బిఆర్ఎస్ ఎమ్మెల్యే లను అడ్డుకున్నారని వారు విమర్శించారు.ప్రజల చేత ఎన్నుకోబడిన శాసనసభ్యులను అసెంబ్లీలోకి రానివ్వకుండా నడి రోడ్డుపై నిలువ



రించడం అప్రజాస్వామిక చర్య అని వారు పేర్కొన్నారు. అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకులు లేకుండా సభను ఏకపక్షపాతంగా నిర్వహించడం సరైనది కాదన్నారు. ఇప్పటికైనా రేవంత్ సర్కార్ బిఆర్ఎస్ నాయకులపై కక్ష్యపూరితమైన దాడులను ఆపాలని వారన్నారు.



గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న జడ్పీ సీఈవో జానకీరెడ్డి

# బాలల హక్కులను పటిష్టంగా అమలు చేయాలి

- జడ్పీ సీఈవో జానకీరెడ్డి

**సంగారెడ్డి, డిసెంబర్ 9(సిరిన్యూస్):**

బాలల హక్కుల చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని జిల్లా పరిషత్ సీఈఓ జానకి రెడ్డి అన్నారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, మహిళ సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో, జిల్లా పరిషత్ కార్యాలయంలో సోమవారం భేటీ బచావో భేటీ పడవో గోడపత్రికలను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జడ్పీ సీఈఓ మాట్లాడుతూ, బాలల హక్కుల చట్టాలను అమలు చేయడం అత్యంత ప్రాముఖ్యమని, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నివారణ, బాల్యవివాహాల నిరోధం, బాలల అక్రమ రవాణా వంటి సమస్యలపై సమాజాన్ని ఇంకా చైతన్యవంతం చేయవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. బాల బాలికల సమాన హక్కులపై అవగాహన కార్యక్రమాల ద్వారా బాలల భవిష్యత్తును కాపాడవలసిన అవసరం ఉందన్నారు .సమాజంలో వారి భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్లను విస్తృత గా ప్రచారం కల్పించాలని అన్నారు . ప్రజలు సమస్యలకు ఎదురైనప్పుడు, అందుకు సంబంధిత సహాయం అందించాలని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈఓ శ్రీమతి ఆర్. స్వప్న, జిల్లా మహిళ సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి, సూర్యకాంత్, నరసింహ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.